## BLOOD GROUPING TO FIRST YEAR DEGREE STUDENTS

Organized by
Red Ribbon Club & Department of Zoology

**22nd – 26th July, 2019**





Students for Blood grouping identification









Faculty at Zoology Lab for identification of Blood Group



Dr. V. Subhashini, Head, Dept. of Zoology, Dr. K. Naveen Kumar, Vice – Principal Dr. V. Narayana Rao, Dr. K. Siva Prakasa Rao, Head, Dept. of Commerce, Sri E. Vara Prasad, Vice – Principal, D. Pavan Kumar, Lecturer in Commerce & Member, Red Ribbon Club and Dr. M. V. Srinivasa Rao, Convenor, Red Ribbon Club & Lecturer in Commerce at Zoology Lab



Students collecting blood drops



Students observing the blood group



Students registering their blood group





Placing the Blood drops on Porcelain tile

















KAKARAPARTHI BHAVANARAYANA COLLEGE

# NEWSPAPER CLIPPINGS

## 'కేబీఎన్'లో రక్తదానంపై అవగాహన

వన్‌టౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్, రక్తదానంపై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్న తోటి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ సకాలంలో రక్తం అందక పలువురు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. రక్తదానం చేసే విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికి తమ బ్లడ్‌గ్రూప్ తెలిసి ఉండాలన్నారు. రక్తదానంపై సమాజంలో అనేక అపోహలు ఉన్నాయన్నారు. రక్తదానం ద్వారా మంచి ఆరోగ్యం సొంతమవుతుందని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించటం ఆనందంగా ఉంటుందన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.ప్రకాష్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి Sun, 28 July 2019
https://epaper.sakshi.com/c/41



రక్తదాన పరీక్షలు చేయించుకుంటున్న విద్యార్థులు

## రక్తదానం అలవాటుగా మారాలి

ప్రజాశక్తి - భవానీపురం

విద్యార్థులకు రక్తదానం అలవాటుగా మారాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. ఆ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, రక్తదానంపై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ రక్తదానం వలన మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. రక్తదానం చేసే విద్యార్థులకే గాకుండా ప్రతి ఒక్కరికి తమ బ్లడ్ గ్రూఫ్ తెలిసి ఉండాలన్నారు. తద్వారా ఆపదలో వున్నవారికి ఆదుకోవచ్చన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి. సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించడం ఆనందంగా ఉంటుందన్నారు. తమ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జువాలజీ విభాగాల సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎం.వి. శ్రీనివాసరావు, అధ్యాపకులు కె. ప్రకాష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Sun, 28 July 2019
epaper.prajasakti.com/c/41909673

ఈనాడు
epaper.eenadu.net

## యువత రక్తదానం అలవాటుగా మార్చుకోవాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** నేటి యువత, విద్యార్థులు నిత్యజీవితంలో రక్తదానం అలవాటుగా మార్చుకోవాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ వీ.నారాయణ రావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు రక్త నమూనాల సేకరణతో పాటు దానిపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం వల్ల మరొక ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. రక్తదానం చేసే విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికి తమ రక్తం గ్రూపు తెలిసి ఉండాలని అన్నారు. తద్వారా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవచ్చని చెప్పారు. జువాలజీ విభాగాధిపతి వి.సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అధ్యాపకులు కె. ప్రకాష్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల రక్త నమూనాలు సేకరరిస్తున్న వైద్య సిబ్బంది

Date : 28/07/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 02

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**వన్‌టౌన్, జూలై 27 (ప్రభన్యూస్) :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం అలవాటుగా చేసుకోవాలని కెబియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కెబియన్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానంపై అవగాహన, విద్యార్ధులకు బ్ల డ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ పూర్తిగా రక్తానికి ప్రత్యామ్నాయంను కనుగొనలేకపోయారన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. అందుకనే ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రమాదాపు అంచునున్న ప్రాణాలను కాపాడాలన్నారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న సందేహాలు విడనాడాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండాలన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి. సుభాషిణీ మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించటం ఆనందంగా ఉంటుందన్నారు. తమ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జువాలజీ విభాగాల సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతం చయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ ఎంవీ. శ్రీనివాసరావు, అధ్యాపకులు కే. ప్రకాష్, పవన్ కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 28 July 2019
https://epaper.prabhanews.com/c/41909561



విద్యార్థిని నుంచి రక్తం సేకరిస్తున్న వైద్య సిబ్బంది

## రక్తదానం అలవాటుగా మారాలి

### కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు

**వన్‌టౌన్, జూలై 27:** విద్యార్థులకు రక్తదానం అలవాటుగా మారాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకారంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు శనివారం బ్లడ్ గ్రూపింగ్, రక్తదానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు మాట్లాడుతూ రక్తదానం వల్ల మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. రక్తదానం చేసే విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికీ తమ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండాలన్నారు. తద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవచ్చన్నారు. రక్తదానంపై సమాజంలో అనేక అపోహలు ఉన్నాయన్నారు. రక్తదానం చేయటం ద్వారా మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.సుభాషిణి మాట్లాడుతూ రక్తదానం విషయంలో తమ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు స్పందించటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎం.వి.శ్రీనివాసరావు, అధ్యాపకులు కె.ప్రకాష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 28 July 2019
https://epaper.andhraj

## రక్తదానం అలవాటుగా మారాలి

విజయవాడ పశ్చిమ, జూలై 27: విద్యార్థులకు రక్తదానం అలవాటుగా మారాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుల సహకరంతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్, రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. రక్తదానం వలన మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, అధ్యాపకులు కే ప్రకాష్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



Andhra Bhoomi

**Blood group testing and awareness programme from 22/07/2019 to 26/7/2019**

A five day long free Blood group testing and awareness camp was organised by Red Ribbon Club in association with Department of Zoology from 22.7.2019 to 26 .7.2019 to determine the Blood Groups of First year Degree and Post graduate students of our college. The test is necessary for blood transfusion or to donate blood. Not all blood types are compatible, so it is important to all students to know their blood group and understand the importance of voluntary blood donation. Mass blood grouping camp was conducted by trained students of our college, at which more than 1050 students were tested to know their blood group which is documented to help the needy.

The college Red Ribbon Club Convenor Dr. M.V. Srinivasa Rao, Members Sri T. Vijaybabu, Sri D. Pavan and Sri N. Samba Siva Rao Zoology faculty members Dr. A. Samba Naik, Sri T. Samba Siva Rao and Dr. G. Sakuntala took part in the activity for making this programme a grand success.